

భాజపా రాష్ట్ర అధ్యక్షునికి స్వాగతం పలుకుతున్న మండల నాయకులు




పాత్రికేయులతో మాట్లాడుతున్న మండల శాఖ అధ్యక్షులు హరీష్

# భాజపా రాష్ట్ర అధ్యక్షునికి ఘన స్వాగతం

**కొల్చారం, జులై 18 (ఆంధ్రప్రభ) :** తెలంగాణ రాష్ట్ర బాజపా నూతన అధ్యక్షులు రామచందర్ రావు మెదక్ జిల్లా పర్యటనలో భాగముగా కొల్చారం మండల కేంద్రంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు( ఘనపూర్) పంతులు హరీష్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలి కారు. రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావుకు మెదక్ హైదరాబాద్ జాతీయ రహదారిపై ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించి మేమెంటోను అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఘనపూర్ హరీష్ మాట్లాడుతూ.. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతామని నేటి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచందర్ రావు, మెదక్ జిల్లా బిజెపి కార్యకర్తల సమావేశానికి హాజరు కావడంతో బిజెపి బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇన్చార్జిలు కార్యకర్తల్లో వారు ఇచ్చే సలహాల సూచనలతో తూచా తప్పకుండా పాటిస్తూ మరింత రెట్టింపు ఉత్సాహంతో గ్రామాలలో గడపగడపకు బిజెపి సంక్షేమ పథకాల గురించి తెలియజేస్తామని మండలంలో బిజెపి పార్టీ బలోపేతంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన బిజెపి పార్టీ జెండా ఎగరవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాప గారి రమేష్ గౌడ్, నాయకులు, చింతల యాదగిరి, రాజేందర్ గౌడ్, తమ్మలి సంతోష్, అరుణ్ గౌడ్, అనిల్, పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర రథసారథికి ఘనస్వాగతం





ర్యాలీలో పాల్గొన్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు

**మెదక్, జులై 18 (ఆంధ్రప్రభ) :** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర రథ సారథి రామ్ చంద్రరావు మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం నర్సాపూర్ పట్టణానికి చేరుకున్నారు నర్సాపూర్ బిజెపి నాయకులు బిజెపి రాష్ట్ర అధ్యక్షుని రామచంద్రరావుతో కలసి ఎంపీ రఘునందన్ రావులను డప్పు చప్పుళ్ల మధ్యన గజమాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నర్సాపూర్ బీజేపీ నాయకులు జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ యాదవ్ రఘువీరా రెడ్డి, బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాప గారు రమేష్ గౌడ్, రాష్ట్ర నాయకులు పాప గారి పెద్ద రమేష్ గౌడ్, నాయకులు ఎర్ర గోళ్ళ లత రమేష్ యాదవ్, బుచ్చేస్ యాదవ్, గోడ రాజేందర్, మేఘరాజ్, తదితరుల ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలోని మల్లన్న గుడి నుంచి డప్పు చప్పులతో డీజే సౌండ్ ద్వారా నర్సాపూర్ ప్రధాన రోడ్డు గుండా అంబేద్కర్ చౌరస్తా చేరుకుంది. చౌరస్తా వద్ద బిజెపి నాయకుల హర్షద్వానాల మధ్యన బిజెపి జెండాను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బిజెపి జెండాను ఆవిష్కరించారు. చౌరస్తా ప్రాంతమంతా బిజెపి జిందాబాద్ నరేంద్ర మోడీ జిందాబాద్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేయగా కార్యకర్తలకు అభివాదం చేశారు. అనంతరం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, మెదక్ పట్టణానికి బయలుదేరి వెళ్లారు. నాయకులు నీలి నాగేష్, బాదే బాల్రాజ్, బబ్బూరి కృష్ణ, నీరుడు చంద్రయ్య, యాదగిరి, రామ్ రెడ్డి, దుర్గా ప్రసాద్, అరవింద్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, గుండం శంకర్, రాములు నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హై స్కూల్‌లో తెలంగాణ బోనాల పండుగ సంబరాలు



డ్యాన్సులు చేస్తున్న విద్యార్థిని విద్యార్థులు

**నిజాంపేట, జూలై 18(ఆంధ్రప్రభ) :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలంగాణ బోనాల పండుగ సంబరాలు నిర్వహించామని ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు మహేందర్ అన్నారు. ఈ సంబరాలలో విద్యార్థులు పోతరాజుల వేషధారణ విన్యాసాలు, నృత్య ప్రదర్శనలు పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆషాడ మాసంలో తెలంగాణ ప్రజలు గ్రామ దేవతలకు బోనాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ బోనాల పండుగ ప్రాముఖ్యతను కనులకు కనిపించేటట్టుగా విద్యార్థినీ విద్యార్థులు వారి ప్రతిభను కనబరిచారన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. ఆ అమ్మవారి కృపతో తెలంగాణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు రమేష్, దేవయ్య, వెంకటస్వామి, రోజా, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యున్నతే ఉపాధ్యాయుల లక్ష్యం



పాఠశాలను తనిఖీ చేస్తున్న విద్యాధికారి రాధాకిషన్

**శివ్వంపేట జూలై 18(ఆంధ్రప్రభ) :** ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యున్నతి లక్ష్యంగా పనిచేయాలని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను శుక్రవారం డీఈఓ రాధకిషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ప్రార్థన సమయానికి పాఠశాలకు విచ్చేసిన జిల్లా విద్యాధికారి రాధాకిషన్ విద్యార్థులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం తరగతుల నిర్వహణ, విద్యార్థుల సామర్థ్యాలు, వివిధ రిజిస్టర్లు పరిశీలించారు. తరగతి గదుల సుందరీకరణను అభినందించి, విద్యార్థుల స్పందనల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈసందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మణరావు, స్వప్నకుమారి, రాజేంద్ర ప్రసాద్‌లకు పలు సూచనలు చేశారు.జిల్లా విద్యాధికారి వెంట ఎంఈఓ బుచ్చా నాయక్, కాంప్లెక్స్ ఎచ్ఎం బాలచంద్రం, సీఆర్పీ రవీందర్, తదితరులు ఉన్నారు.

# వెంకటాపూర్‌లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం



నీటి తొట్టిలను శుభ్రం చేస్తున్న దృశ్యం

**నిజాంపేట, జూలై 18(ఆంధ్రప్రభ) :** మండల పరిధిలోని వెంకటాపూర్ కె గ్రామంలో శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి ప్రేమ, ఏఎన్ఎం,అంగన్వాడీ టీచర్, ఆశావర్కర్, గ్రామ పంచాయతీ సిబ్బంది కలిసి గ్రామంలో ఇంటి ఇంటికి తిరుగుతూ నీటి తొట్టిలలో దోమల లార్వాలు ఉన్నట్లయితే తొట్టిలలో ఉన్నటువంటి నీటిని తొలగించామన్నారు. వర్షకాలం కావడం వల్ల ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు సూచించామన్నారు.

## బాధితునికి సీఎం రిలీఫ్ ఫండ్

# చెక్కును అందించిన ఎమ్మెల్యే



బాధితునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

**నిజాంపేట, జూలై 18(ఆంధ్రప్రభ) :** మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ షరీఫ్ కు 28500 సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు కాగా శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చేతుల మీదుగా చెక్కును అందించారు. సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంగా మారిందన్నారు. నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, నాగరాజు, ఉన్నారు.

## ఆర్థిక సహాయం

# అందజేత

**శివ్వంపేట, జూలై 18 (ఆంధ్రప్రభ) :** మండలంలోని చండి గ్రామానికి చెందిన బంగారుగని శివమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తన సన్నిహితుల ద్వారా తెలుసుకున్న శివ్వంపేట మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్త శుక్రవారం బాధిత కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా మహేష్ గుప్త,మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్యం రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఎల్లం,సురేష్, సత్యనారాయణ యాదవ్, వెంకట్ రెడ్డి, శంకరయ్య , తదితరులు పాల్గొన్నారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

సమోదిత కార్యాలయం: 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరి యు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 29-జులై-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942515591 | కంద్ర ప్రవళిక |

ఏటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్